# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక


## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.


సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 2 | సంచిక: 285 | పేజీలు: 4 | వెల: రూ.3/- | బుధవారం 22 జనవరి 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


## ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దులో

# భారీ ఎన్‌కౌంటర్



### ఎదురుకాల్పుల్లో 27 మంది మావోయిస్టులు మృతి

### చలపతి సహా పలువురు అగ్రనేతలను మట్టుబెట్టిన బలగాలు

### నక్సల్స్ లేని భారత్ దిశగా అడుగులు అంటూ అమిత్ షా ట్వీట్

**రాయపూర్, జనవరి 21 (ప్రభాత ఉదయం):** ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరి హద్దులో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గరియాబంద్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో 27 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఇందులో ప్రధాన మావోయిస్టులు ఉన్నట్లు భావిస్తున్నారు. ఈ ఎదురుకాల్పుల్లో మావోయిస్టు కీలక నేతలు మృతి చెందారు. వారిలో కేంద్ర కమిటీ సభ్యులు చలపతి అలియాస్ రామచంద్రారెడ్డి, మనోజ్, స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు గుడ్డ ఉన్నారు. చిత్తూరు జిల్లావాసి అయిన చలపతిపై ప్రభుత్వం గతంలో రూ.కోటి రివార్డు ప్రకటించింది. దీంతో జనవరి 19 రాత్రి నుంచి పలుమార్లు జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన మావోయిస్టుల సంఖ్య 16కు చేరిందని పోలీసులు వెల్లడించారు. మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా సరిహద్దు జిల్లాలైన గరియాబంద్, నౌపాడలో ఛత్తీస్‌గఢ్, ఒడిశా పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది కలిసి ప్రత్యేక ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. ఈక్రమంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నిన్న ఇద్దరు మావోయిస్టులు మృతి చెందగా.. తెల్లవారుజామున

..మిగతా 2లో



## జన్మతః అమెరికా పౌరసత్వం

# ఇక రాదు

### ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ద్వారా సంక్రమణ చట్టం రద్దు

### బాధ్యతలు చేపట్టిన ట్రంప్ కీలక నిర్ణయం

**వాషింగ్టన్, జనవరి 21 (ప్రభాత ఉదయం):** అమెరికా గడ్డపై పుట్టినంత మాత్రాన ఇక అమెరికా పౌరులు కారు. వారి తల్లిదండ్రులు అమెరికన్లు అయితేనే వారు అమెరికన్లు అవుతారు. అక్కడికెళ్లి పిల్లలను కనేయడం ద్వారా వారిని ఆ దేశ పౌరులను చేసే చట్టానికి ట్రంప్ చెల్లుచీటీ పలికారు. వలస వచ్చిన వారికి అమెరికా గడ్డపై పిల్లలు పుడితే.. ఆ చిన్నారులకు సహజంగా పౌరసత్వాన్ని అందించే చట్టాన్ని నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రద్దు చేశారు. అమెరికా రాజ్యాంగంలో 14వ సవరణ ప్రకారం పిల్లలకు ఈ హక్కు సంక్రమించాల్సి ఉంటుంది. తాజాగా దీనిపై ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు. 'అక్రమ వలసదారులకు అమెరికాలో పుట్టే పిల్లలకు లభించే జన్మతః పౌరసత్వాన్ని మా ఫెడరల్ ప్రభుత్వం గుర్తించదు' అని ట్రంప్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఆయన ప్రభుత్వం వలస విధానంపై తీసుకొనే చర్యలకు ఇది చిహ్నమని నిపుణులు చెబుతున్నారు. ఈ

..మిగతా 2లో

## వచ్చే నెలలో 5వ తేదీన

# కుంభమేళాకు ప్రధాని మోదీ



**ఉత్తరప్రదేశ్, జనవరి 21(ప్రభాత ఉదయం):** ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళాకు భక్తులు పోటెత్తుతున్నారు. త్రివేణీ సంగమంలో స్నానాలు చేసేందుకు ప్రపంచం నలుమూలల నుంచి అంచనాలకు మించి తరలివస్తున్నారు. ఈ మహాకుంభమేళాలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కూడా పాల్గొననున్నట్లు తెలిసింది. వచ్చే నెల అంటే ఫిబ్రవరి 5వ తేదీన ప్రధాని ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. అదేవిధంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ సైతం మహాకుంభ్‌ను సందర్శించే

..మిగతా 2లో

# దావోస్‌లో తెలంగాణ పెట్టుబడుల వేట

### కామారెడ్డిలో పామాయిల్ యూనిట్ ఏర్పాటు.. తెలంగాణ ప్రభుత్వంతో యూనిలీవర్ ఒప్పందం




**హైదరాబాద్, జనవరి 21(ప్రభాత ఉదయం):** కామారెడ్డి జిల్లాలో పామాయిల్ తయారీ యూనిట్ ఏర్పాటుకు యూనిలీవర్ ముందుకు వచ్చింది. ఇక్కడ పామాయిల్ పెంపకం కారణంగా యూనిట్ పెట్టాలని దావోస్‌లో జరిగిన సమావేశంలో సిఎంరేవంత్ చేసిన సూచనలను అంగీకరించిందని చెప్పారు. తెలంగాణలో బాటిల్ క్యాప్‌ల తయారీ యూనిట్‌ను నెలకొల్పేందుకు కూడా సంసిద్ధత వ్యక్తం చేసిందని సీఎం రేవంత్ బృందం పేర్కొన్నది. దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడుల వేట ప్రారంభమైంది. ఈ మేరకు ప్రభుత్వం తొలి ఒప్పందం కుదుర్చుకుంది. దావోస్‌లో యూనిలీవర్ సీఈఓ హీన్ షూమేకర్, చీఫ్ సప్లై చైన్ ఆఫీసర్ విల్లెం ఉయిజెన్‌తో తెలంగాణ సీఎం రేవంత్ రేడ్డి , ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు ,అధికారుల బృందం మంగళవారం సమావేశమయ్యారు. యూనిలీవర్ వంటి గ్లోబల్ దిగ్గజ సంస్థ తెలంగాణలో పెట్టుబడులు పెట్టడం, వ్యాపార అవకాశాలపై సీఎం రేవంత్ బృందం చర్చించారు. ఈ మేరకు దావోస్ పర్యటనలో తొలి ఒప్పందం చేసుకున్నారు. యూనిలివర్ కంపెనీ గ్లోబల్ సీఈవోతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జరిపిన చర్చలు విజయవంతమయ్యాయని తెలంగాణ ప్రతినిధుల బృందం తెలిపారు. వినియోగ వస్తువుల తయారీలో ప్రపంచంలోనే పేరొందిన బ్రాండ్‌లలో ఒకటైన యూనిలీవర్ తెలంగాణలో పెట్టుబడులకు సంసిద్ధత వ్యక్తం చేసిందని చెప్పారు. తెలంగాణలో తయారీ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ప్రపంచ దిగ్గజ సంస్థ యూనిలీవర్ ఒప్పందం కుదుర్చుకుందని అన్నారు. కామారెడ్డి జిల్లాలో పామాయిల్ తయారీ యూనిట్ ఏర్పాటుకు అంగీకరించిందని చెప్పారు. తెలంగాణలో బాటిల్ క్యాప్‌ల తయారీ యూనిట్‌ను నెలకొల్పేందుకు కూడా సంసిద్ధత వ్యక్తం చేసిందని సీఎం రేవంత్ బృందం పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జనవరి 16 నుంచి 19 వరకు సింగపూర్, 20 నుంచి 22 వరకు దావోస్‌లో పర్యటించనున్నారు. ఆయన వెంట మంత్రి శ్రీధర్‌బాబు ఉంటారు. సింగపూర్‌లో స్కిల్ యానివర్సిటీతో ఒప్పందాలు చేసుకుంటారు. దాంతోపాటు.. పలు సంస్థలతో పెట్టుబడులపై సంప్రదింపులు జరుపుతారు. దావోస్‌లో జరగనున్న డబ్ల్యూఈఎఫ్ సందర్భంగా ప్రవాస భారతీయులతో భేటీకానున్నారు. గత ఏడాదితో పోలిస్తే.. ఈసారి మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రణాళికలను రూపొందించినట్లు తెలుస్తోంది. ప్రపంచ ఆర్థిక వేదిక శిఖరాగ్ర సదస్సులో భాగంగా దావోస్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం.. అక్కడ తెలంగాణ పెవిలియన్‌ను ప్రారంభించింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు చిరాగ్ పాశ్వాన్, జయంత్ చౌదరీలతో రేవంత్ బృందం సమావేశమైంది. రాష్ట్రానికి చెందిన పలు ప్రాజెక్టులపై కేంద్ర మంత్రులతో చర్చించింది. మరోవైపు దావోస్‌లో పలు అంతర్జాతీయ సీఈవోలతో సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు భేటీ కానున్నారు.



## పదేళ్లల్లో ఒక్క రేషన్ కార్డయినా ఇచ్చారా?

### ఇస్తున్న మాపైన విమర్శలు చేయడం దారుణం

### ఇలాంటి వారుని ప్రజలు నమ్మొద్దన్న మంత్రి పొన్నం

**హైదరాబాద్, జనవరి 21 (ప్రభాత ఉదయం):** పదేళ్ల కాలంలో ఒక్కటంటే ఒక్క రేషన్ కార్డు ఇవ్వని బిఆర్ఎస్ వాళ్లు ఇప్పుడు విమర్శలుచేయడం విడ్డూరంగా ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇలాంటి వారి మాటలు నమ్మవద్దని ప్రజలకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 4 పథకాలు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా విషయంలో ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దు.. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ది జరుగుతుందని మంత్రి అన్నారు.గ్రామాల్లో గ్రామ సభలు, వార్డు సభలు జరుగుతుండడంతో అక్కడికి వెళ్లి అధికారుల వద్దకు రేషన్ కార్డులు రానివారు కానీ, ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక విషయంలో గ్రామ సభల్లోనే ఎంపిక చేయనున్నారని ఆయన తెలిపారు. ఎవరికైనా అర్హత ఉండి రానివారు ఉంటే గ్రామ సభలో దరఖాస్తులు పెట్టుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు మంత్రి పొన్నం. ప్రజలు ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దు .. వారు గత 10 సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు అయినా ఇచ్చారాఅని ఆయన ప్రశ్నించారు. రైతు భరోసా పథకం ద్వారా ప్రస్తుతం ఉన్న 10 వేల రూపాయలను 12 వేలకు పెంచడం జరిగిందన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. దేశంలోనే

..మిగతా 2లో

# చిత్ర నిర్మాతల ఇళ్లపై ఐటి దాడులు

### దిల్ రాజు, మైత్రీ మూవీ మేకర్స్ ఇళ్లు కార్యాలయాల్లో సోదాలు



**హైదరాబాద్, జనవరి 21 (ప్రభాత ఉదయం):** హైదరాబాద్‌లో మరోమారు ఐటి సోదాలు కలకలం రేపాయి. ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు ఇళ్లు, కార్యాలయాల్లో ఐటీ అధికారుల సోదాలు కొనసాగుతున్నాయి. దీనితో పాటు ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీస్ కార్యాలయాలు, పుష్ప 2 చిత్రం నిర్మాత నవీన్ ఎర్నేని నివాసంలో సోదాలు జరుగుతున్నాయి. ఏకకాలంలో 8 చోట్ల 55 బృందాలతో తనిఖీలు

..మిగతా 2లో

# జన్మతః అమెరికా పౌరసత్వం ఇక రాదు

మొదటి పేజీ తరువాయి...

సందర్భంగా అమెరికా మాత్రమే ఇలాంటి పౌరసత్వం అందిస్తోందని ట్రంప్ తప్పుగా వ్యాఖ్యానించారు. వాస్తవానికి ప్రపంచవ్యాప్తంగా దాదాపు 30 దేశాలు ఈ విధానంలోనే పౌరసత్వాన్ని అందజేస్తున్నాయి. అమెరికాలో అంతర్యుద్ధం తర్వాత 1868లో చేసిన 14వ రాజ్యాంగ సవరణ శరణార్థుల పిల్లలకు జన్మతః పౌరసత్వాన్ని అందిస్తోంది. ఈ విధానం దాదాపు శతాబ్దకాలంగా అమలులో ఉంది. అక్రమ చొరబాటుదారులకు పుట్టిన పిల్లలకూ, టూరిస్టు లేదా స్టూడెంట్ వీసాపై వచ్చిన వారికి అమెరికాలో కాన్పు కాగా పుట్టిన పిల్లలకూ ఈ నియమం వర్తిస్తుంది. కాగా, ఈ విధానాన్ని రద్దు చేసే ప్రయత్నానికి న్యాయపరమైన చిక్కులు ఎదురయ్యే అవకాశం ఉంది.

# చిత్ర నిర్మాతల ఇళ్లపై ఐటి దాడులు

మొదటి పేజీ తరువాయి...

చేపట్టారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లో దిల్ రాజు ఇళ్లతో పాటు ఆయన సోదరుడు శిరీశ్, కుమార్తె హన్సితరెడ్డి నివాసాల్లోనూ ఐటీ అధికారులు సోదాలు చేపట్టారు. దిల్ రాజు సతీమణి వైగారెడ్డిని కారులో తీసుకెళ్లారు. బ్యాంక్ లాకర్లను పరిశీలించి అనంతరం ఇంటికి తీసుకువచ్చారు. వ్యాపార భాగస్వాముల నివాసాల్లోనూ తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వివిధ పత్రాలను అధికారులు పరిశీలిస్తున్నారు. బ్యాంక్ లాకర్లు ఓపెన్ చేయడానికి ఆదాయపుపన్ను అధికారులు తనను తీసుకెళ్లినట్లు దిల్ రాజ్ భార్య తెలిపారు. 'ఉదయం నుంచి ఐటీ శాఖ అధికారులు సోదాలు చేస్తున్నారు. సినిమాలకు సంబంధించి తనిఖీలు చేస్తున్నారు. ఇవి సాధారణంగా జరిగే సోదాలు మాత్రమే. ఐటీ శాఖ అధికారులు బ్యాంకు వివరాలు కావాలని అడిగారు. బ్యాంకు లాకర్స్ ఓపెన్ చేసి చూపించాం' అని ఆమె తెలిపారు. హైదరాబాద్ లో తెల్లవారుజాము నుండి ఐటి అధికారులు దాడులు నిర్వహించారు. మొత్తం 200 మంది అధికారులు ఈ దాడుల్లో పాల్గొన్నట్టు సమాచారం. ఇటీవల సంక్రాంతికి విడుదలైన రెండు స్టార్ హీరోల సినిమాలు నిర్మించిన సినీ నిర్మాత నివాసంతో పాటు, ఆఫీసు, కుటుంబసభ్యుల ఇళ్లలో సోదాలు నిర్వహిస్తున్నారు. అలాగే ప్రముఖ ఆ నిర్మాత సోదరుడు, కుమార్తె నివాసంలో కూడా ఐటీ సోదాలు చేస్తున్నారు. మరోవైపు గతేడాది చివర్లో పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ అయి ఇండియా బిగ్గెస్ట్ హిట్ సాధించిన చిత్ర నిర్మాత ఆఫీసుల్లో కూడా తనిఖీలు చేస్తున్నారు. ఆ చిత్ర నిర్మాణ సంస్థల్లో కీలకమైన ముగ్గురు ఇళ్లలోను ఐటి అధికారులు ఈ తెల్లవారు జామున నుండి సోదాలు చేస్తున్నారు. చిత్ర నిర్మాణానికి చెందిన లావాదేవీలు, కలెక్షన్స్ తదితర వివరాలపై అరా తెస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఈ ఇద్దరి నిర్మాతలతో పాటు టాలీవుడ్ కు చెందిన ప్రముఖ మ్యూజిక్ లేబుల్ కంపెనీకి చేసిన అధినేత ఇంట్లో అలాగే ఆఫీసులో రైడ్స్ జరుగుతున్నట్టు తెలుస్తోంది. సుమారు మూడు గంటల నుండి ఈ రైడ్స్ జరుగుతున్నట్టు సమాచారం.

# పదేళ్లల్లో ఒక్క రేషన్ కార్డయినా ఇచ్చారా?

మొదటి పేజీ తరువాయి...

మొదటి సారిగా భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు 12 వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్న ప్పటికీ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. ఇప్పటికే ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ ఆరోగ్య శ్రీ నీ 5-10 లక్షలకు పెంచుకున్నామని ఆయన తెలిపారు. రైతులకు 2 లక్షల లోపు రైతు రుణమాఫీ చేశామని, ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, సన్న వడ్ల కు 500 బోనస్ ఇచ్చాం.. గతంలో ఎప్పుడు లేని విధంగా ధాన్యం సేకరణ చేసిన 48 గంటల్లోపు రైతుల ఖాతాలో డబ్బులు జమ చేశామని ఆయన పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఇప్పటికే అమలు చేస్తున్న పథకాల మాదిరి ఈనెల లోనే మరో 4 పథకాలు ప్రారంభం కానున్నాయని, ప్రజలు ఎవరు అధైర్యపడవద్దు.. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు వర్తిస్తాయన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. గ్రామాల్లో నేటి నుండి గ్రామ సభలు జరుగుతుండడంతో ఎవరికైనా అర్హత ఉండి రేషన్ కార్డు , ఇందిరమ్మ ఇళ్లు లబ్దిదారుల ఉంటే అధికారులకు మీ పూర్తి సమాచారాన్ని ఇవ్వాలి అని, కింది స్థాయిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రేషన్ కార్డుల , ఇందిరమ్మ ఇళ్ల పై జరుగుతున్న తప్పుడు సమాచారం పై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. వారికి కాంగ్రెస్ క్యాడర్ అండగా నిలబడాలన్నారు.

# కాంగ్రెస్‌ది రైతు రాజ్యం కాదు.. వంచన రాజ్యం

## రైతుల శాపనార్థాలతో కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుంది

## ట్విటర్ వేదికగా కేటీఆర్ విమర్శలు




**హైదరాబాద్, జనవరి 21 (ప్రభాత ఉదయం):** ఇది రైతు రాజ్యం కాదని, రైతు వంచన రాజ్యమని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఒకే రోజు నలుగురు రైతులను పొట్టన పెట్టుకున్న ప్రభుత్వమిదని మండిపడ్డారు. ముమ్మాటికీ రైతులను ఆదుకునే సంక్షేమ ప్రభుత్వం కాదని, తోడేళ్లలా ప్రాణంతీసే క్రూరత్వాన్ని నింపుకున్న ఇందిరమ్మ రాజ్యమని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ కాదు ఇది ఖూనీకోర్. ఆత్మహత్యలు కాదివి ముమ్మాటికి మీరు చేసిన హత్యలే అని అన్నారు. రుణమాఫీ చేయనందుకే ఈ ఆత్మహత్యలని అన్నారు. రైతుబంధు వేయకుండా చేసిన ఖూనీలు. ఆ కుటుంబాల మనోవేదనలే మీ సర్కారుకు మరణ శాసనం రాస్తాయని చెప్పారు. వారి కన్నీళ్లే కపట సర్కార్‌ను కూల్చి వేస్తాయని ఎక్స్ వేదికగా కేటీఆర్ నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో ఆందోళనకర స్థాయికి చేరిన రైతు ఆత్మహత్యలు, వ్యవసాయ సంక్షోభ పరిస్థితులపై బీఆర్ఎస్ పార్టీ 9 మందితో కూడిన అధ్యయన కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో నెలకొన్న దుర్భరమైన పరిస్థితులపై అధ్యయనం చేసి ప్రభుత్వానికి, వ్యవసాయ శాఖ మంత్రికి, వ్యవసాయ కమిషన్‌కు, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివేదికను అందజేస్తుందని కేటీఆర్ తెలిపారు. రెండు వారాలపాటు విస్తృతంగా పర్యటించి రైతు ఆత్మహత్యలకు దారితీస్తున్న ప్రధానమైన కారణాలతోపాటు రాష్ట్రంలో ఏడాది నుంచి వ్యవసాయ సంక్షోభానికి దారితీసిన పరిస్థితులను పరిశీలించి నివేదిక తయారు చేస్తుందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో సన్న, చిన్నకారు, కౌలు రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకుంటుందని వివరించారు. రాష్ట్ర రైతాంగానికి అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏడాది పాలనలో ఆత్మహత్యలు విపరీతంగా పెరిగిపోయాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికే 400 మందికి పైగా రైతన్నలు ఆత్మహత్య చేసుకున్న ఆందోళనకర పరిస్థితి రాష్ట్రంలో నెలకొన్నదని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన రైతు రుణమాఫీ కనీసం 30 శాతాన్ని దాటకపోవడం, రైతన్నలకు కొన్ని సంవత్సరాలుగా అందుతున్న రైతుబంధును ఆపి, ఇస్తామన్న రూ.15 వేల రైతు భరోసాను కూడా ఎత్తగొట్టడం వంటి ప్రధానమైన ఆర్థిక సమస్యలు రైతు ఆత్మహత్యలకు దారితీస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్తు సరఫరా, సకాలంలో సాగునీటి వసతి కల్పించే విషయంలో సరారు పూర్తిగా చేతులెత్తేయడంతోనే రైతులు తీవ్ర సంక్షోభంలో కురుకుపోతున్నాని ఆవేదన చెందారు. కాంగ్రెస్ అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వల్లే రాష్ట్ర వ్యవసాయ రంగం పూర్తిగా చిన్నాభిన్నమైందని విమర్శించారు. రైతులు, వ్యవసాయ రంగాన్ని పట్టించుకోకుండా దికులు చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి దిశానిర్దేశం చేసేలా ప్రధాన ప్రతిపక్షంగా తమ వంతు పాత్ర పోషించాలనే సదుద్దేశంతోనే ఈ అధ్యయన కమిటీని ఏర్పాటు చేసినట్టు కేటీఆర్ తెలిపారు. పదేండ్ల పాటు రైతును రాజును చేసే లక్ష్యంతో పనిచేసిన బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నదని తెలిపారు. విస్తృత పర్యటనలు, అధ్యయనం తర్వాత పార్టీ తరఫున రూపొందించే ఈ నివేదిక ప్రభుత్వానికి అందజేసి రానున్న బడ్జెట్ సమావేశాల్లో రైతుల సమస్యలపై వారికి ఇచ్చిన హామీల అమలుపై, రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తామని పేర్కొన్నారు.

# ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దులో భారీ ఎన్‌కౌంటర్



మొదటి పేజీ తరువాయి...

జరిపిన గాలింపులో మరో 14 మంది మృతదేహాలు లభ్యమయ్యాయి. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. అలాగే భారీస్థాయిలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఇంకా ఈ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ జరుగుతోంది. ఇందులో వెయ్యి మంది వరకు భద్రతా సిబ్బంది పాల్గొన్నట్లు తెలుస్తోంది.మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా భద్రతా బలగాలు ఇప్పటికీ కూంబింగ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నాయి. ఈ ఎన్ కౌంటర్ పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. ఇది నక్సల్స్ లేని భారత్ దిశగా కీలక అడుగులు పడుతున్నాయని పేర్కొన్నారు. దేశంలో నక్సలిజం కొన ఊపిరితో ఉందని ఆయన తెలిపారు. ఈ ఎన్ కౌంటర్ నక్సలిజానికి గట్టి ఎదురుదెబ్బ లాంటిదన్నారు. మన భద్రతా బలగాలకు ఇదో గొప్ప విజయం అని అమిత్ షా వెల్లడించారు. ప్రస్తుతం దేశంలో నక్సలిజం చివరి దశలో ఉందని ఎద్దేవా చేశారు. సీఆర్పీఎఫ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన బలగాలు ఈ జాయింట్ ఆపరేషన్‌లో పాల్గొన్నాయని షా చెప్పారు. అయితే, ఛత్తీస్‌గఢ్- ఒడిశా సరిహద్దు జిల్లాలైన గరియాబంద్, నౌపాడలో జనవరి 19వ తేదీ రాత్రి నుంచి ఈ ప్రత్యేక ఆపరేషన్ కొనసాగుతుంది. పలుమార్లు జరిగిన ఎన్‌కౌంటర్లలో ఇప్పటి వరకు 16 మంది మావోలు మరణించగా.. వారిలో కీలక నేతలు కూడా ఉన్నారని అమిత్ షా పేర్కొన్నారు. ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న బలగాలపై ప్రశంసలు జల్లు కురిపించారు. మన భద్రతాదళాలకు ఇది గొప్ప విజయమని, నక్సల్స్ రహిత భారత్ దిశగా ఇది కీలక అడుగు అని కొనియాడారు. ఈ ఎన్ కౌంటర్ కేంద్ర కమిటీ సభ్యులు మనోజ్, స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు గుడ్డూ, ఇద్దరు మహిళా మావోయిస్టులు మృతి చెందారు.

# మహాకుంభమేళాలో భారీగా పాల్గొంటున్న భక్తులు

## లక్షలాదిగా తరలివచ్చి పుణ్యస్నానాలు

## 50 లక్షల మందికి అన్నదానం చేయనున్న ఆదానీ



**ప్రయాగ్‌రాజ్, జనవరి 21(ప్రభాత ఉదయం):** ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ జిల్లాలో మహా కుంభమేళా మరింత వైభవంగా జరుగుతోంది. ఇది ప్రపంచంలోనే అత్యంత పవిత్రమైన, ప్రాముఖ్యమైన ఆధ్యాత్మిక సంఘటన లలో ఒకటిగా పరిగణించబడుతుంది. ఈ మహాకుంభమేళాకు భారత్‌తోపాటు విదేశాల నుంచి కూడా కోట్లాది మంది భక్తులు తరలివస్తున్నారు. దీంతో కుంభమేళా ప్రపంచవ్యాప్తంగా సాంప్రదాయాలకు, ఆధ్యాత్మికతకు గౌరవాన్ని పెంచుతుంది. ఈసారి ఈ మహా సంగమంలో దేశంలోని ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ కూడా పాల్గొంటున్నారు. ఈ క్రమంలో పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ మహాకుంభ మేళా వేడుకలకు ఓ ప్రత్యేకత తీసుకురాబోతున్నారు. ఆయన త్రివేణి సంగమంలో పూజలు నిర్వహించిన అనంతరం, 50 లక్షల మందికి ప్రసాదం పంపిణీ చేయబోతున్నారు. ఈ ప్రసాదాన్ని ఆయన స్వయంగా తన చేతులతో పంపిణీ చేయనున్నారు. అదానీ గ్రూప్, ఇస్కాన్, గీతా ప్రెస్‌ల సహకారంతో, మహాకుంభ మేళాలో లక్షలాది మందికి ఉచిత ప్రసాదం, ఆహార సదుపాయాలను అందించడం కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గౌతమ్ అదానీ ఈ రోజు ప్రయాగ్‌రాజ్ చేరుకోనున్నారు. అక్కడ ఆయన ఇస్కాన్ పండల్‌లో కొనసాగుతున్న భండారాలో సేవ చేస్తారు. దీంతోపాటు అదానీ గ్రూప్ పాఠశాలలు, ఆస్పత్రులు, అనేక సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ఎప్పటికప్పుడు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ రోజు ఆయన మహాకుంభ మేళాలో 50 లక్షల మందికి ప్రసాదం పంపిణీ చేసి, సామాజిక బాధ్యతను మరింత ప్రగాఢంగా అనుభూతి చెందనున్నారు. ఈ వేడుకలు సమాజంలో ఆధ్యాత్మికత, విశ్వాసాన్ని పెంచేలా ఉంటాయని చెప్పవచ్చు. మహాకుంభ మేళాలో భక్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్న క్రమంలో.. అనేక మతాల, సాంప్రదాయాల సమ్మిళితంగా మనసులను సాకారం చేసేందుకు ఇది ఎంతో మంచి అవకాశం. అదానీ ప్రస్తుత కార్యాచరణతో భక్తులకు తన సేవలను అందించడంలో భాగంగా, ఇస్కాన్, గీతా ప్రెస్ వంటి సంస్థలతో కలిసి అనేక దాతృత్వ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ మహా కుంభమేళా వేడుకల్లో పలు ప్రముఖ వ్యక్తులు కూడా పాల్గొంటున్నారు. ఇటీవలే ఇన్ఫోసిస్ గ్రూప్ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి, ఆయన భార్య, రాజ్యసభ ఎంపీ సుధా మూర్తి కూడా ప్రయాగ్‌రాజ్ చేరుకున్నారు. సుధా మూర్తి ప్రస్తుతం పరేడ్ గ్రౌండ్‌లో పర్యాటక శాఖ ఏర్పాటు చేసిన మహారాజా టెంట్‌లో బస చేస్తున్నారు. ఇప్పటివరకు ఈ మహా కుంభమేళాలో 8 కోట్ల 30 లక్షల మందికి పైగా భక్తులు పుణ్యస్నానం చేశారు. ఉత్తరప్రదేశ్ పోలీసులు ఈ కార్యక్రమం భద్రత కోసం స్థానిక పోలీసులు, పారామిలిటరీ దళాలతో సహా 10,000 మందికి పైగా సిబ్బందిని మోహరించారు. తదుపరి కీలకమైన 'స్నాన్' తేదీలు: జనవరి 29 (మౌని అమావాస్య - రెండవ షాహి స్నానం), ఫిబ్రవరి 3 (బసంత్ పంచమి - మూడో షాహి స్నానం), ఫిబ్రవరి 12 (మాఘి పూర్ణిమ), ఫిబ్రవరి 26 (మహా శివరాత్రి).

# వచ్చే నెలలో 5వ తేదీన కుంభమేళాకు ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాయి...

అవకాశం ఉందని తెలిసింది. ఫిబ్రవరి 10వ తేదీన రాష్ట్రపతి ముర్ము మహాకుంభమేళాకు వెళ్లనున్నట్లు సమాచారం. కేంద్ర హెూంమంత్రి అమిత్ షా సైతం ఈనెల 27న మహాకుంభమేళాకు హాజరుకానున్నట్లు తెలిసింది. త్రివేణీ సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరించి గంగాపూజ నిర్వహించనున్నారు. అనంతరం అక్కడి అధికారులతో సమావేశాలు నిర్వహించనున్నట్లు సదరు వర్గాలు తెలిపాయి. ఇక ఫిబ్రవరి 1వ తేదీన ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ సైతం ప్రయాగ్‌రాజ్ వెళ్లనున్నారు. ప్రముఖుల పర్యటన నేపథ్యంలో అధికారులు నగరంలో భద్రతను కట్టుదిట్టం చేస్తున్నారు. కీలక కూడళ్లు, కార్యక్రమాల వేదికలపై నిఘా పెంచారు.

# గల్ఫ్ ఆఫ్ మెక్సికో పేరు మార్పు

## గల్ఫ్ ఆఫ్ అమెరికాగా మారుస్తూ ట్రంప్ ఆదేశం

**వాషింగ్టన్, జనవరి 21(ప్రభాత ఉదయం):** అందరూ ఊహించినట్లే తొలిరోజే గల్ఫ్ ఆఫ్ మెక్సికో పేరును గల్ఫ్ ఆఫ్ అమెరికాగా మారుస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌ను జారీ చేశారు. ఈసందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అత్యుత్తమ, శక్తిమంతమైన దేశంగా దాని స్థానాన్ని అది పొందిందని వ్యాఖ్యానించారు. ఆయన జనవరిలో మార్ ఎ లాగో ఎస్టేట్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న వేళ తొలిసారి ఈ విషయాన్ని ప్రతిపాదించారు. ప్రస్తుతం ఈ ప్రదేశాలను మాదక ద్రవ్యాల ముఠాలు నియంత్రిస్తున్నాయని తాను అమెరికా సరిహద్దులను బలోపేతం చేస్తానని వెల్లడించారు. ఉత్తర అమెరికాలో దాదాపు ఆరు లక్షల చదరపు మైళ్ల సముద్రాన్ని గల్ఫ్ ఆఫ్ మెక్సికోగా వ్యవహరిస్తారు. ప్రపంచంలోనే 9వ అతిపెద్ద జల వనరు ఇది. తొలిసారి ఈ పేరును 16వ శతాబ్దంలో స్పెయిన్‌కు చెందిన అన్వేషకులు వినియోగించారు. ఈనేపథ్యంలో ట్రంప్ ప్రతిపాదనలను మెక్సికో తొలి నుంచి వ్యతిరేకిస్తోంది. ఇటీవల ఆ దేశాధ్యక్షురాలు క్లాడియా షీన్‌బామ్ మాట్లాడుతూ.. 1607లో గల్ఫ్‌ఆఫ్ మెక్సికో పేరును వాడిన మ్యాప్‌లను చూపించారు. గతంలో కూడా అమెరికాను గల్ఫ్ ఆఫ్ అమెరికాగా వ్యవహరించేవారని పేర్కొన్నారు. 'మౌత్ ఆఫ్ రియో గ్రాండ్' అనే ప్రదేశంలో అమెరికా, మెక్సికోల మధ్య దీని సరిహద్దులు మొదలవుతాయి. అమెరికా ఆర్థికవ్యవస్థకు ఈ ప్రదేశం అత్యంత కీలకమైంది. ఈ ప్రదేశంలో అమెరికాలో వినియోగించే సగానికి పైగా శుద్ధి చేసిన గ్యాస్ తయారీ కేంద్రాలు ఉన్నాయి. అమెరికాలో వినియోగించే 40 శాతం మత్స్య సంపద ఇక్కడే దొరుకుతుంది. గ్రీన్‌ల్యాండ్‌ను కొనుగోలు చేసే విషయంలో తమతో పాటు డెన్మార్క్ కూడా కలిసి వస్తుందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు. ఆయన ఓవల్ ఆఫీస్‌లో బాధ్యతలు చేపట్టిన అనంతరం మాట్లాడుతూ 'గ్రీన్‌ల్యాండ్ ఓ అద్భుత ప్రదేశం. అంతర్జాతీయ భద్రత కోసం ఇది అమెరికా అధీనంలో ఉండటం చాలా అవసరం. ఈవిషయంలో మాతో డెన్మార్క్ కలిసొస్తుంది అని కచ్చితంగా నమ్ముతున్నాను' అని పేర్కొన్నారు. ఇప్పటికే ట్రంప్ బృందం ఒకసారి గ్రీన్‌ల్యాండ్‌కు వెళ్లి చర్చలు జరిపింది.

## పలు కేసులలో సంబంధం ఉన్న
# ఘరానా మోసగాడి అరెస్ట్



వివరాలను వెల్లడిస్తున్న రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్, మొయినాబాద్ ఇన్స్ పెక్టర్ పవన్ కుమార్ రెడ్డి



పోలీసుల అదుపులో ఉన్న సయ్యద్ బురానుద్దీన్

బుద్వేల్, జనవరి21(ప్రభాత ఉదయం): పలు కేసులలో సంబందం ఉన్న ఘరానా మోసగాడు సయ్యద్ బురానుద్దీన్ అలియాస్ బురాన్ అలియాస్ ఓపి శర్మ అలియాస్, ఓపి సింగ్ (41) ను పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళవారం ఆయనను రిమాండకు తరలించారు. వివరాలను రాజేం ద్రనగర్: డీసీపీ కార్యాలయంలో డీసీపీ చింతమనేని శ్రీనివాస్ మొయినాబాద్ ఇన్ స్పెక్టర్ పవన్ కుమార్ రెడ్డి తో కలసి వెల్లడించారు. 2023 మే 9వ తేదీన మొయినాబాద్ మండలం తోలుకట్ట గ్రామంలో ఓ వ్యక్తికి చెందిన ఆరు ఎకరాలను భూమిని ఆక్రమించుకోవడానికి ప్రయత్నించి అక్కడున్న వారిపై మరో ఎనిమిది మందితో హత్యాయత్నం చేసిన కేసులో సయ్యద్ బురానుద్దీన్ అలియాస్ బురాన్ అలియాస్ ఓపీ శర్మ ఆలియాస్ ఓపీ సింగ్ (41) కోర్టు నుంచి నాట్ టు అరెస్ట్ ఆర్డర్ ను తీసుకుని తప్పించుకు తిరుగుతున్నాడన్నారు. కోర్టులో స్టే వీగిపోవడంతో మం గళవారం మొయినాబాద్ పోలీసులు అతన్ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారని తెలిపారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి... తోలుకట్ట కు చెందిన మహ్మద్ అఫ్రోజ్ బేగ్ తోలుకట్ట గ్రామ ంలోని సర్వేనెంబరు 144/పీ లోని ఆరు ఎకరాల భూమిని వెంకట సుబ్బయ్య అనే వ్యక్తి ద్వారా జీపీఏ చేసుకుని చూసుకుంటున్నాడు. 2023 మే తొమ్మిదవ తేదీన రాత్రి 11.30 గంటలకు హర్మోన్ రషీద్, సయ్యద్ నవాజుద్దీన్, బర్కతుల్లాఖాన్, హసన్ యాతమ్, సయ్యద్ బురానుద్దీన్, సోహెల్, ఓమర్, యాతే మునవర్, మున్నా లు కలసి మహ్మద్ అఫ్రోజ్ బేగ్ జీపీఏ చేసుకున్న ఆరు ఎకరాల భూమిలోకి అక్రమంగా హీకీ స్టిక్స్, బేస్ బ్యాట్స్, ఐరన్ రాడ్స్, లాటీలు క్రికెట్ బ్యాట్లు చేతపట్టుకుని నిద్రిస్తున్న అక్కడ నిద్రిస్తున్న వారిపై హత్యాయత్నం చేసి దాడి చేశారు. అక్కడనున్న వాహనాలను ద్వంసం చేశారు. ప్రీ కాస్ట్ కాంపౌండ్ వాల్ను కూడా ద్వంసం చేశారు. ఈ కేసులో మహ్మద్ అఫ్రోజ్ 2023 మే 10వ తేదీన మొయినాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అయితే అప్పటి నుంచి నిందితులలో ప్రధాన సూత్రదారి జూబ్లీహిల్స్ ఫిలింనగర్ లో నివాసం ఉంటు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే సయ్యద్ బురానుద్దీన్ అలియాస్ బురాన్ (41) కోర్టు నుంచి నాట్ టు అరెస్ట్ ఆర్డర్ తీసుకుని తప్పించుకుతిరుగుతున్నాడు. మంగళవారం సయ్యద్ బురానుద్దీన్ అలియాస్ బురాన్. అలియాస్ ఓపీ శర్మ అలియాస్ ఓపి సింగ్ ను అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. అతని నుంచి ఒక బెంజ్ కారు (కారు నెంబరు హెచ్ఆర్ 26 బీకే 8999) ను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అంతేకాకుండ ఒక క్రికెట్ బ్యాట్, ఐరన్ రాడ్, హాకీ స్టిక్ లను స్వాదీనం చేసుకున్నామన్నారు.

### సయ్యద్ బురానుద్దీన్ 12 కేసులలో ముద్దాయి

పోలీసుల నుంచి తప్పించుకుతిరుగుతున్న సయ్యద్ బురానుద్దీన్ పై గతంలో 12 కేసులు ఉన్నాయని రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ వెల్లడించారు. మోసపూరిత నేరాలు, టీపీడీ నేరాలు, అక్రమంగా ఇతరులు భూమిలోకి ప్రవేశించి వారిని భయపెట్టడం, నకిలీ పత్రాలను తయారు చేయడం, బ్లాక్మెయిల్ చేయడం లాంటి కేసులు బురానుద్దీన్ పై ఉన్నాయన్నారు. బురానుద్దీన్పై జుబ్లీహిల్స్, బంజరాహిల్స్, మైలార్దేవుపల్లి, నార్సింగ్, శంషాబాద్, రాజేంద్రనగర్, మొయినాబాద్, ఫలక్ నుమా, చత్రీస్ ఘడ్, ఝూర్కండ్ రాష్ట్రాల్లోలో కూడా బురానుద్దీన్పై కేసులు ఉన్నాయని డీసీపీ చింతమనేని శ్రీనివాస్ తెలిపారు.

### పీఎంఓ లో పనిచేస్తానని చెప్పి :

సీబీఐ, ఈడీ, ఏసీబీ కేసుల పెండింగ్ లను నేను చేసి పెడతానని చెప్పి మోసం చేస్తాడు. ఒక సారి ఝూర్కండ్ కు ఢిల్లీ నుంచి సీఎంఓ కు ఫోన్ చేయించుకుని ఝూర్కండ్ లో మైన్స్ లీజుకు ఇప్పిస్తానని మోసం చేసాడన్నారు. రాహుల్ గాంధీ పీఏ నని చెప్పుకుని ఇలా మోసం చేశాడని ఆ కేసులో అక్కడి పోలీసులు అరెస్ట్ చేసినట్లు డీసీపీ చింతమనేని శ్రీనివాస్ తెలిపారు. ఢిల్లీలో ఒక ఐఏఎస్ ఆఫీసర్ పై సీబీఐ కేసు నడుస్తుండగా ఐ ఐఏఎస్ ఆఫీసర్ కు న్యాయం చేస్తానని అతని దగ్గర నేను పీఎంఓ లో పనిచేస్తానని చెప్పి ఒకటిన్నర కోట్ల రూపాయలు తీసుకున్నాడని, అతన్ని ఉదంతం గురించి తెలుసుకున్న సీబీఐ అప్పట్లో అతన్ని అరెస్ట్ చేసిందన్నారు. ఇలా రాహుల్ గాంధీతో, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డి.శివకుమార్ తో , ప్రముఖ నాయకులు అహ్మద్ పటేల్ తో దిగిన ఫోటోలను చూపుతు ప్రజలను మోసం చేస్తాడన్నారు. సయ్యద్ బురానుద్దీన్ పై మొయినాబాద్ పోలీసు స్టేషన్ లో రౌడీ షీట్ ఓపెన్ చేయడం జరిగిందన్నారు. పోలీస్ కస్టడీ తీసుకుని అతనిపై ఉన్న నేరాలను విచారించి చర్యలు తీసుకుంటామన్నారు.



## ఘనంగా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

రాజేంద్రనగర్, జనవరి 21(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ నియోజకవర్గం కంటె స్టెంట్ ఎమ్మెల్యే మైలార్దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బాబుల్ రెడ్డి నగర్ లో 3 అంగన్వాడి కేంద్రాలు లో పిల్లలతో కేక్ కటింగ్ చేపిచ్చి పిల్లలకు స్లేట్స్ బిస్కెట్స్ మరియు అంగన్వాడి టీచర్లకు హాట్ బాక్సులు మరియు జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికులకు హాట్ బాక్సులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రమేష్ రెడ్డి కే శేఖర్ వీరేష్ శంకర్ మురళి కిరణ్ రోహిత్ వినయ్ సెంట్రింగ్ శంకర్ సెంట్రింగ్ శేఖర్ అంగన్వాడి టీచర్లు అనిత లక్ష్మీ మాధవి పాల్గొన్నారు.



సిబ్బందితో మాట్లాడుతున్న గ్రేటర్ దక్షిణ మండలం జోనల్ కమిషనర్ టి వెంకన్న, డిప్యూటీ కమిషనర్ కె రవికుమార్ లు

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేను
# వేగవంతం చేయాలి

### కొత్త వారు ఇండ్లు, రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించనున్న ప్రభుత్వం

బుద్వేల్, జనవరి21(ప్రభాత ఉదయం):రాజేంద్రనగర్ సర్కిల్ లో 54 వేల మంది పేద ప్రజలు ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని, వారి దరఖాస్తులలో 75 శాతం పరిశీలన పూర్తి అయిందని, మరో 25 శాతం దరఖాస్తులను కూడా వారం లోగా పరిశీలన చేసి ఉన్నతాధికారులకు పంపించడం జరుగుతుందని గ్రేటర్ దక్షిణ మండలం జోనల్ కమిషనర్ టి.వెంకన్న, రాజేం ద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె. రవి కుమార్ లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేసు బిన్న సిబ్బందితో మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో వారు సమావేశమై సర్వే ను వేగవంతం చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరి ఇం టి కి వెళ్లి పూర్తి వివరాలు సేకరించాలన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ లో రేషన్ కార్డుల కోసం 7.112 దరఖాస్తులు కాగా వాటన్నింటిని పరిశీలించి పౌరసరఫరాల శాఖకు పంపించడం జరిగిం దన్నారు. మరి కొన్ని దరఖాస్తులు పౌరసరఫరాల శాఖ వద్ద ఉన్నాయని, వాటిని కూడా 'సర్వే, చేయాలని కోరారని, వాటిని అందజేయగానే ఆ దరఖాస్తులను కూడా పరిశీలించి సర్వే చేయడం జరుగుతుందన్నారు.

### కొత్త వారు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం

ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోలేని వారు. ఇప్పుడు దరఖాస్తు చేసుకుం టాం అనుకున్నవారి కోసం కూడా ప్రభుత్వం అవకాశం కల్పించడానికి సిద్ధంగా ఉందని జోనల్ కమిషనర్ టి.వెంకన్న, డిప్యూటీ కమిషనర్ కె. రవి కుమార్ లు తెలిపారు. అందుకోసం త్వరలోనే ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేస్తుందని తెలిపారు. వార్డు కార్యాలయాలలో కొత్త వారి నుంచి దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకోలేము అని ఎవరు నిరాశ చెందవద్దన్నారు.



## బడ్జెట్ సమావేశాలలో ఆశాలకు రూ.18 వేల వేతనం నిర్ణయించాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 21(ప్రభాత ఉదయం) ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో అశలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18 వేలు ఫిక్స్డ్ వేతనం నిర్ణయించాలని ఆశలు డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సీఐటీయు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి, ఆశాల డిమాండ్లను పరిస్కరించే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయాలని కోరుతూ కలెక్టరేట్ ఏఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆశాలు మాట్లాడుతూ... పనికి తగ్గ పారితోషికం అంటూ కేవలం రూ.9,750 మాత్రమే ఆశాలకు నెలకు చెల్లిస్తున్నారని, పారితోషికంతో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస అవసరాలు తీర్చుకోలేని పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నో పోరాటాలు చేసిన గత ప్రభుత్వం ఆశాల వేతనం పెంచలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆశాలకు కనీస వేతనం రూ.18వేలు చేస్తామని ఎన్నికల మేనోఫెస్టోలో పేర్కొన్నారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి ఆశాలకు కనీస వేతనం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆశాలకు పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. బీమా రూ.50లక్షలు వర్తించేలా ఉత్తర్వులు జారీ చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు ఇవ్వాలని కోరారు. 6 నెలల వేతనంతో కూడిన మెడికల్ సెలవులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పద్మ, కార్యదర్శి సునీత, కాంతమ్మ, చెన్నమ్మ, మాదవి, పద్మ, చెన్నమ్మ సుజాత సరస్వతి జయమ్మ మమత అనసూయ, సిఐటియు కార్ర్యదర్శి వివి నర్సింహ్మ, జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నర్సింహ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు



కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న అడికె జనార్ధన్, రావుల భాస్కర్ తదితరులు

బుద్వేల్, జనవరి21(ప్రభాత ఉదయం) : మైలార్ దేవుపల్లి డివిజన్ కార్పోరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా మంగళవారం ప్రగతి కాలనీలోని ఆయన నివాసంలో పలువురు నాయకులు, శ్రేయోభిలాషులు, స్థానికులు ఆయనను కలసి జన్మధిన శుభాకాంక్షలు తెలియజేశారు. తోకల శ్రీనివాస్ రెడ్డి ఆయూరారోగ్యాలతో ఉండి ప్రజలకు మరిన్ని సేవలు అందిం చాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నామన్నారు. తోకల శ్రీనివాస్ డ్డిని కలసి జన్మధిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో బీజేపీ నయకులు రావుల భాస్కర్, ఆడికె జనార్ధన్, సి.బుచ్చిరెడ్డి, వెంకటరమణ గుప్తా తో పాటు పలువురు నాయకులు, జర్నలిస్టులు,అధికారులు, స్థానిక ప్రజలు ఉన్నారు.



తోకల శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న రెడ్డి సంక్షేమ పాదుపు సంఘం అధ్యక్షుడు సి బుచ్చిరెడ్డి,తదితరులు



తోకల శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

## నేడు మైలర్దేవ్పల్లి, షాపూర్లలో
# విద్యుత్ సరఫరాలో అంతరాయం

రాజేంద్రనగర్/ శంషాబాద్, జనవరి 21(ప్రభాత ఉదయం) మైలార్ దేవ్ పల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలోని బండ్లగూడ విద్యుత్ ఫీడర్ పరిధిలో బుధవారం ఉదయం 11 గంటలకు నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జహంగీరాబాద్, మిలతః నగర్ , వాదేహి పరహన్, క్రిస్టల్ టౌన్, రెహ్మాద్ కాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో క్రిస్టల్ టౌన్, రెహ్మద్ కాలనీ, మొగల్ కాలేజీ, రాయల్ సి హెూటల్, వాదే ఈ పహరాన్, సుభాన్ హిల్స్, అబ్దుల్లా కాలనీ ,రాజీవ్ గాంధీ నగర్, పటేల్ నగర్, రహమత్ కాలనీ లో 2 నుండి 4 వరకు వివిధ మరమ్మత్తుల నిమిత్తం బుధవారం విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు.



### షాపూర్ లో...

షాపూర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో బుధవారం 10.00 గంటల నుండి 13.00 వరకు , 11 KV ఖాచారం ఫీడర్ మద్యాహ్నం 14.00 గంటల నుండి 17.00 వరకు నిర్వహణ కోసం అల్లికోల్ తండా, కాచారం లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ రెడ్డి తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

## నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

రాజేంద్రనగర్, జనవరి21(ప్రభాత ఉదయం) : మైలార్ దేవుపల్లి సెక్షన్ పరిధిలోని రహ్మత్ కాలనీ 11 కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మత్తులు ఉన్నందున ఈ నెల 22న మద్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు క్రిస్టల్ టౌన్, మొఘల్ కాలనీ, రహ్మత్ కాలనీ, రాయల్ సీ హెూటల్, వాది యే ఫరహాన్, సుబాన్ హిల్స్ ప్రాంతాలలో కరెంటు సరఫరాలో అంతరాయం ఉం టుందన్నారు.

### అబ్దుల్లా కాలనీ ఫీడర్ పరిధిలో....

అబ్దుల్లా కాలనీ ఫీడర్ పరిధిలో మద్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు విద్యుత్ మరమ్మత్తుల కారణంగా కరెంటు సరఫరాలో అంతరాయం ఉంటుందని అధికారులు తెలిపారు. దీని ప్రకారం అబ్దుల్లా కాలనీ, రాజీవ్ గాంధీ నగర్, పటేలేనగర్, రహ్మత్ కాలనీలలో కరెంటు ఉం దదన్నారు.

### బండ్లగూడ ఫీడర్ పరిధిలో...

బండ్లగూడ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుంచి మద్యాహ్నం ఒంటి గంట వరకు అలీనగర్, ప్యాలెస్ వ్యూ కాలనీ, అయేషా కాలనీ అహ్మద్ నగర్, కింగ్స్ అవెన్యూలలో కరెంటు ఉం డదన్నారు.

జహంగీరాబాద్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుంచి మద్యాహ్నం ఒంటి గంటల వరకు జహంగీరాబాద్, మిల్లత్నగర్, వారియే పరహాన్, క్రిస్టల్ టౌన్ ప్రాంతాలలో కరెంటు సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. ఈ అసౌకర్యాలకు విద్యుత్ వినియోగదారులు సహకరిం చాలన్నారు.



ఆరాంఘర్ చౌరస్థాలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ పోలీసులు, విద్యార్ధులు

## ట్రాఫిక్ నిబందనల గురించి ప్రతి వాహనదారుడు అవగాహన కలిగి ఉండాలి

బుద్వేల్ జనవరి21(ప్రభాత ఉదయం) : రోడ్డు నిబందనలపై ప్రతి వాహనదారుడు అవగాహన కలిగి ఉండాలని రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ గౌడ్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమంలో బాగంగా మంగళవారం మైలార్దేవుపల్లి మహావీర్ ఇంజనీరిం గ్ కాలేజీ విద్యార్థులతో కలసి ఆరాంఘర్ చౌరస్తాలో ట్రాఫిక్ నిబంధనల గురించి వాహనదారులుకు, ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ రాజేం దర్ గౌడ్ మాట్లాడుతూ, వాహనదారులు తప్పకుండ హెల్మెట్ ధరించి వాహనాలను నడ పాలన్నారు. లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనాలను నడపవద్దన్నారు. త్రిబుల్ రైడింగ్ చేయవద్దని సూచించారు. మైనర్లు వాహనాలను నడపకూడదన్నారు. అతి వేగం మంచిది కాదని సూచించారు. ట్రాఫిక్ నిబందనలను పాటిస్తు వాహనాలను నడ పాలన్నారు. ఈ కార్యక్రమంలో మహవీర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రావు, రాజేం ద్రనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆర్ గణేశ్, ఎస్ఐ రాజేందర్, ఏఎస్ఐ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ సభల నిర్వహణ పారదర్శకంగా నిర్వహించాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 21(ప్రభాత ఉదయం)ప్రజాపాలన గ్రామ సభల నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా జాగ్రత్తలు తీసుకుని, ప్రతి దశను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు ఆదేశించారు.మంగళవారం ఇటిక్యాల మండలం వేముల గ్రామంలో రైతు వేదికలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన గ్రామ సభ నిర్వహణను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ... గ్రామసభల్లో సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి,లబ్ధిదారుల ప్రాథమిక జాబితాను చదివి అర్హులను మాత్రమే ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల పథకాల పథకాల అమలుకు సంబంధించిన అన్ని రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించి అవి సక్రమంగా నిర్వహించబడుతున్నాయో లేదో తనిఖీ చేశారు. ప్రతి రిజిస్టర్లో వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని, ఎటువంటి లోపాలు లేకుండా సమాచారం పూర్తి స్పష్టంగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. గ్రామ సభల్లో తీసుకున్న అభ్యంతరాలు, సర్వేలో మిస్ అయిన వారి దరఖాస్తులను స్వీకరించడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. గ్రామ సభ ప్రక్రియలో ఎలాంటి లోపం లేకుండా అన్ని వివరాలను సక్రమంగా డేటా ఎంట్రీ చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడిన కలెక్టర్, అర్హులందరికీ పథకాల లబ్ధి చేరేలా ప్రత్యేక అధికారులను నియమించామని, గ్రామ సభలు ప్రజల సమస్యలు పరిష్కరించే ప్రధాన వేదికగా ఉంటాయని అన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే అధికారులకు తెలియజేయాలని, జాబితాలో పేరు లేకపోతే తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,ఎంపీడీఓ జుబేర్ మోహినుద్దీన్,ఎ.ఈ.ఓ, పంచాయితీ సెక్రటరీ,తదితరులు పాల్గొన్నారు.




# బడ్జెట్ సమావేశాలలో ఆశాలకు రూ.18 వేల వేతనం నిర్ణయించాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 21(ప్రభాత ఉదయం)ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో అశలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18 వేలు ఫిక్స్డ్ వేతనం నిర్ణయించాలని ఆశలు డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సీఐటీయు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి, ఆశాల డిమాండ్లను పరిస్కరించే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయాలని కోరుతూ కలెక్టరేట్ ఏఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆశాలు మాట్లాడుతూ...పనికి తగ్గ పారితోషికం అంటూ కేవలం రూ.9,750 మాత్రమే ఆశాలకు నెలకు చెల్లిస్తున్నారని, పారితోషికంతో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస అవసరాలు తీర్చుకోలేని పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నో పోరాటాలు చేసిన గత ప్రభుత్వం ఆశాల వేతనం పెంచలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆశాలకు కనీస వేతనం రూ.18వేలు చేస్తామని ఎన్నికల మేనోఫెస్టోలో పేర్కొన్నారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి ఆశాలకు కనీస వేతనం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆశాలకు పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. బీమా రూ.50లక్షలు వర్తించేలా ఉత్తర్వులు జారీ చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు ఇవ్వాలని కోరారు. 6 నెలల వేతనంతో కూడిన మెడికల్ సెలవులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పద్మ, కార్యదర్శి సునీత, కాంతమ్మ, చెన్నమ్మ, మాదవి, పద్మ, చెన్నమ్మ సుజాత సరస్వతి జయమ్మ మమత అనసూయ, సిఐటియు కార్రదర్శి వివి నర్సింహ్మా, జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నర్సింహ్మా, తదితరులు పాల్గొన్నారు.



# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 21(ప్రభాత ఉదయం)బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా ఆపరేషన్ స్మైల్ XI కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వేణు గోపాల్ తెలిపారు. మంగళవారం కేటీ దొడ్డి మండల కేంద్రంతో పాటు నందిన్నె గ్రామంలో కిరాణం షాపులు, మొబైల్ షాపులు, వెల్డింగ్ షాపులు, హోటల్స్ లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వేణు గోపాల్ మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు పిల్లలను ఎవరైనా పనిలో పెట్టుకోవద్దని, బాలల చేత వెట్టిచాకిరీకి గురి చేసిన, గొర్రెల కాపరులుగా, కిరాణం షాపులు, మెకానిక్ షాపులు, హోటళ్లు, ఇటుక బట్టీలు, ఇతర ప్రదేశాలలో పనికి పెట్టుకోవడం మరియు పని చేపించడం చట్టరీత్యా నేరం అని, ఎవరైనా పై చర్యలకు పాల్పడితే అట్టి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాలలను పనిలో పెట్టుకుంటే 1098, 100 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ సురేష్, కానిస్టేబుల్ వీరన్న, అశోక్, 1098 సిబ్బంది సరాగిని, స్వచ్ఛంద సంస్థ విజ్జులత పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుంది





గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 21(ప్రభాత ఉ దయం)7సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ స్పష్టం చేశారు. ధరూర్ మండలం మన్నాపురంసంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుంది

గద్వాల:సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ స్పష్టం చేశారు. ధరూర్ మండలం మన్నాపురం గ్రామంలో, ధరూర్ మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలలో జిల్లా కలెక్టర్, గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల గురించి గ్రామస్తులకు వివరించారు. ఈ పథకాల కింద అర్హులను గుర్తించేందుకు వీలుగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించడం జరిగిందని, పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని తెలిపారు. అదేవిధంగా సాగు భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రెండు విడతల్లో సాలీనా 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. ఇందుకు ఉపాధి హామీ పథకం క్రింద కనీసం 20 రోజులు పని చేసిన కుటుంబాలను అర్హులుగా గుర్తించామన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్ర పరిశీలన జరిపి, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులను నిర్ధారించడం జరుగుతుందన్నారు. ఈ మేరకు వివిధ పథకాల ద్వారా అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను గ్రామ సభలో అందరి సమక్షంలో చదివి వినిపించడం జరిగినది. ఆయా పథకాల కింద ఇప్పటి వరకు దరఖాస్తులు చేసుకోని వారితో పాటు, అర్హత కలిగిన లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని వారి నుండి కూడా అర్జీలు స్వీకరించడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాల కోసం అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. వాటిని సమగ్రంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు, అనవసర ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. గ్రామ సభలలో దరఖాస్తులు అందజేయవచ్చని, వీలుపడని వారు ఈ నెల 26 తరువాత ఎప్పుడైనా మండల కార్యాలయాలలోని ప్రజా పాలన సేవా కేంద్రాలకు వెళ్లి సంబంధిత పత్రాలను జాతచేస్తూ దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి, అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తామని కలెక్టర్ సంతోష్ ప్రజలకు భరోసా కల్పించారు. గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, రెండు లక్షల రూపాయల రుణమాఫీతో పాటు రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ ను అందించడం జరుగుతుందని తెలిపారు. మరో నాలుగు పథకాలైన రేషన్ కార్డులు, రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందజేయడం కోసం గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అన్ని సదుపాయాలు కల్పించాలనే ఉ ద్దేశంతో కృషి చేయడం జరుగుతుందని, ఈ సందర్భంగా జిల్లా అధికారులు మీ గ్రామానికి రావడం జరిగింది, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామ సభ ఆమోదంతో లబ్ధిదారుల ఎంపిక చేయడం జరుగుతుందని ఇంకా దరఖాస్తు చేసుకొని వారు గ్రామ సభలో ఈరోజు సాయంత్రం వరకు దరఖాస్తు చేసుకుంటే పది రోజులలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులకు లబ్ధి చేకూర్చడం జరుగుతుందన్నారు. గ్రామ సభలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు, జిల్లా ప్రత్యేక అధికారిని షకీలా భాను, ఎంపీడీవో మంజుల, తహసిల్దార్ వెంకట్రావు, వ్యవసాయ శాఖ అధికారులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు, స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో, ధరూర్ మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలలో జిల్లా కలెక్టర్, గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల గురించి గ్రామస్తులకు వివరించారు. ఈ పథకాల కింద అర్హులను గుర్తించేందుకు వీలుగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించడం జరిగిందని, పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని తెలిపారు. అదేవిధంగా సాగు భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రెండు విడతల్లో సాలీనా 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. ఇందుకు ఉపాధి హామీ పథకం క్రింద కనీసం 20 రోజులు పని చేసిన కుటుంబాలను అర్హులుగా గుర్తించామన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్ర పరిశీలన జరిపి, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులను నిర్ధారించడం జరుగుతుందన్నారు. ఈ మేరకు వివిధ పథకాల ద్వారా అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను గ్రామ సభలో అందరి సమక్షంలో చదివి వినిపించడం జరిగినది. ఆయా పథకాల కింద ఇప్పటి వరకు దరఖాస్తులు చేసుకోని వారితో పాటు, అర్హత కలిగిన లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని వారి నుండి కూడా అర్జీలు స్వీకరించడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాల కోసం అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. వాటిని సమగ్రంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు, అనవసర ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. గ్రామ సభలలో దరఖాస్తులు అందజేయవచ్చని, వీలుపడని వారు ఈ నెల 26 తరువాత ఎప్పుడైనా మండల కార్యాలయాలలోని ప్రజా పాలన సేవా కేంద్రాలకు వెళ్లి సంబంధిత పత్రాలను జాతచేస్తూ దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి, అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తామని కలెక్టర్ సంతోష్ ప్రజలకు భరోసా కల్పించారు. గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే మహిళలకు ఉ చిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, రెండు లక్షల రూపాయల రుణమాఫీతో పాటు రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ ను అందించడం జరుగుతుందని తెలిపారు. మరో నాలుగు పథకాలైన రేషన్ కార్డులు, రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందజేయడం కోసం గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అన్ని సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశంతో కృషి చేయడం జరుగుతుందని, ఈ సందర్భంగా జిల్లా అధికారులు మీ గ్రామానికి రావడం జరిగింది, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామ సభ ఆమోదంతో లబ్ధిదారుల ఎంపిక చేయడం జరుగుతుందని ఇంకా దరఖాస్తు చేసుకొని వారు గ్రామ సభలో ఈరోజు సాయంత్రం వరకు దరఖాస్తు చేసుకుంటే పది రోజులలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులకు లబ్ధి చేకూర్చడం జరుగుతుందన్నారు. గ్రామ సభలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు, జిల్లా ప్రత్యేక అధికారిని షకీలా భాను, ఎంపీడీవో మంజుల, తహసిల్దార్ వెంకట్రావు, వ్యవసాయ శాఖ అధికారులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు, స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే మున్సిపాలిటీ ఎన్నికలలో యువత


## బిజెపి ఇంచార్జ్ ప్రశాంత్ రెడ్డి



కొత్తకోట, జనవరి 21(ప్రభాత ఉదయం) దేవరకద్ర నియోజకవర్గం కొత్తకోట మున్సిపాలిటీ ఏడవ వార్డు బీజేపీ కౌన్సిలర్ నవీన్ రెడ్డి ఆహ్వానం మేరకు ఆత్మీయ సమ్మేళనంకు పార్లమెంటు కన్వీనర్ డోకూర్ పవన్ కుమార్ రెడ్డి తో కలిసి హాజరైన దేవరకద్ర నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ ప్రశాంత్ రెడ్డి ,చిన్న వయసులో కౌన్సిలర్ గా గెలుపొంది కాలనీ వాసులకు ఎనలేని సేవలో అందించి ఎన్నో అభివృద్ధి పనులు చేసి నేడు రాజకీయాలకు రావాలనుకున్న యువతకు ఆదర్శంగా నిలిచారని అన్నారు.కొండ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ... రాబోయే మున్సిపాలిటీ ఎన్నికలలో యువత ఎన్నికల బరిలో నిలబడి మున్సిపాలిటీ చైర్మన్ పదవి భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి , పార్లమెంట్ కన్వీనర్ డోకూరు పవన్ కుమార్ రెడ్డి , కొత్తకోట మండల అధ్యక్షులు కోటేశ్వర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కురువ రమేష్, అసెంబ్లి కో కన్వీనర్ భరత్ భూషణ్, సీనియర్ నాయకులు దాబా శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర రెడ్డి, మదిగట్ల శ్రీకాంత్ రెడ్డి, వివిధ గ్రామాల భూత్ అధ్యక్షులు , మండల అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్లు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నటసింహం బాలకృష్ణతో ఉమర్ ముక్తియార్ చమన్





అనంతపురం, జనవరి 21( ప్రభాత ఉదయం) అనంతపురం జిల్లా హిందూపురంలో జరిగిన టీడీపీ మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ డైమండ్ బాబా కుమారుడి వివాహ రిసెప్షన్‌కు హిందూపురం ఎమ్మెల్యే సినీ నటుడు నందమూరి బాలకృష్ణ హాజరయ్యారు. నటసింహం నందమూరి బాలకృష్ణ తో పాటు కలిసి హాజరై, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ చమన్ కుమారుడు డాక్టర్ ఉమర్ ముక్తియార్ చమన్ కూడా హాజరయ్యారు. రిసెప్షన్లో వధూవరులను ఆశీర్వదించిన అనంతరం సంఘం నాయకుల నివాసానికి వెళ్లి వారితో కలిసి సహాకాంక్షి భోజనం చేశారు.

# గంటల్లోనే నలుగురు సీనియర్ అధికారులపై వేటు

## మరో వెయ్యి మంది ఉద్యోగాలు తొలగిస్తామంటూ హెచ్చరిక

## అధ్యక్షుడు ట్రంప్ మరో కీలక నిర్ణయం

**వాషింగ్టన్, జనవరి 21(ప్రభాత ఉదయం):** అమెరికా అధ్యక్ష పదవిని చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన కొన్ని గంటల్లోనే ప్రభుత్వంలోని నలుగురు సీనియర్ అధికారులపై వేటు వేశారు. మరో వెయ్యి మందిని ఉద్యోగాల నుంచి తీసివేస్తామంటూ ఆయన హెచ్చరించారు. అధ్యక్ష కార్యాలయం ప్రస్తుతం అధికారుల వడపోత పనులు చూస్తోందని ట్రూత్ సామాజిక మాధ్యమం ద్వారా ట్రంప్ వెల్లడించారు. 'అమెరికాను మళ్లీ గొప్పగా మార్చాలి. మా విధానానికి అనుగుణంగా లేనివారంతా విధుల్లో కొనసాగలేరు. అలాంటివారిని గుర్తించే పక్రియలో మా అధ్యక్ష కార్యాలయం ఉంది. మునుపటి అధ్యక్షుడి హయాంలో నియమితులైన వారిలో అలాంటి వెయ్యి మందిని తొలగిస్తాం' అని నూతన అధ్యక్షుడు పేర్కొన్నారు. ప్రెసిడెంట్స్ కౌన్సిల్ ఆన్ స్పోర్ట్స్, ఫిట్‌నెస్ అండ్ న్యూట్రీషన్, నేషనల్ ఇన్‌ఫ్రాస్టక్చర్ అడ్వైజరీ కౌన్సిల్, ప్రెసిడెంట్స్ ఎక్స్‌పోర్ట్ కౌన్సిల్‌కు సంబంధించి నలుగురు సీనియర్ అధికారులను ట్రంప్ తొలగించారు. వీరితో పాటు మరో వెయ్యి మందిని తొలగిస్తామంటూ హెచ్చరించారు. అంతకుముందు.. యూఎస్ క్యాపిటల్‌పై దాడి చేసిన తన మద్దతుదారులకు ఉపశమనం కల్పించారు. వలస వచ్చినవారికి అమెరికా గడ్డపై పిల్లలు పుడితే.. ఆ చిన్నారులకు సహజంగా పౌరసత్వాన్ని అందించే చట్టాన్ని ట్రంప్ రద్దు చేశారు. వీటికి సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు కూడా జారీ చేశారు. పలు కేసుల సుడి గుండాల్లో చిక్కుకొని దోషిగా తేలినా.. పట్టిన పట్టు వదలకుండా రెండోసారి అమెరికా అధ్యక్ష పదవిని చేపట్టారు డొనాల్డ్ ట్రంప్. ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ట్రంప్ మాట్లాడుతూ.. ఈ విజయంలో తన కుమారుడు బారన్ ట్రంప్ పాత్ర కీలకమంటూ కొనియాడారు. 'నా కుమారుడు బారన్ ట్రంప్ చాలా పొడగరి. యువత ఎలా ఓటింగ్ చేస్తారో అతడికి బాగా తెలుసు. బారన్ సూచనలతో కొన్ని కార్యక్రమాలు నిర్వహించాం. యువత ఓట్లతో 36 పాయింట్లు గెలిచాం' అంటూ ప్రశంసలు కురిపించారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608